# సిద్దిపేట సంగారెడ్డి మెదక్



ఆదివారం 22 జూన్ 2025 పేజీలు : 10




## సిఎస్ఆర్ నిధులతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి కృషి

**సదాశివపేట బాలికల ప్రాథమిక పాఠశాలలో ఆర్వో ప్లాంట్, ఆధునిక తరగతులను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

సంగారెడ్డి జిల్లా సదాశివపేటలోని మండల పరిషత్ బాలికల ప్రాథమిక పాఠశాలలో సిఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) నిధుల సహకారంతో నిర్మించిన ఆర్వో వాటర్ ప్లాంట్, ఆధునికీకరించిన తరగతి గదులను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య శనివారం ప్రారంభించారు. ఈ సందర్భముగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య మాట్లాడుతూ... బడి బయట పిల్లలు అందరిని ప్రభుత్వ పాఠశాలల్లో నే చేర్పించాలని విద్యాధికారులను ఆదేశించారు . సిఎస్ఆర్ నిధులు సామాజిక ప్రయోజనాల కోసం వినియోగించడంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి కి పారిశ్రామిక వేత్తలు కృషి చేయాలని సూచించారు . ఈ సందర్భముగా వాటర్ ఎయిర్ ప్రైవేట్ ఇండియా లిమిటెడ్, తవక్కం అనే స్వచ్ఛంద సంస్థలు పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములైనట్లు జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య వెల్లడించారు .

## రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రేమ కాదు, ద్వేషమే

- రెండు లక్షల మంది రైతులు రైతు భరోసా కు దూరం.
- రైతు బీమా,రైతు భరోసా ను నిర్వీర్యం చేయడమే రేవంత్ లక్ష్యం
- కెసీఆర్ పాలనలో నాట్లకు నాట్లకు- నాట్లకు రైతు బంధు ఇప్పుడు ఓట్లకు- ఓట్లకు రైతు భరోసా.
- జడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికల కోసమే ఇప్పుడు జమ



# వానమ్మ రావమ్మ

- ఆరిపోతున్న పత్తి మొక్కలు
- ఆకాశం వైపు రైతుల చూపులు
- వెలవెలబోతున్న చెరువులు, కుంటలు



వానమ్మ

వానమ్మ ఒకసారన్న వచ్చిపోవా

వానమ్మ.. చెరువుల్లో నీళ్లు లేవు..చెలకల్లో నీళ్లు లేవు.. నిన్నే నమ్మిన రైతు కళ్ళల్లో నీళ్లు లేవు.. అంటూ పాడిన పాట ప్రస్తుతం కాలానికి అనుకూలంగా ఉంది. ముందు మురిపించిన వరుణుడు ప్రస్తుతం ముఖం చాటేయడంతో నేటికీ వరి నాట్లు ప్రారంభించలేదు. తూకాలు పోసి చినుకు కోసం ఆకాశం వైపు రైతులు ఎదురుచూస్తున్నారు. అలాగే పత్తి పంటలకు వర్షాలు లేక ఆరిపోయే దశకు చేరుకుంటున్నాయి. జగదేవపూర్ మండలంలోని 29 గ్రామాల మొత్తం 42 చెరువు కుంటలు ఉన్నాయి. అలాగే తిగుల్ రాయవరం గ్రామాల మధ్య నిర్మించిన రాచకట్ట జలాశయం, ధర్మారం గ్రామంలో బోరబండ ప్రాజెక్టు ఉంది. గతేడాది వర్షాలు కురవడంతో చెరువులు కుంటలు ప్రాజెక్టులు జలకళతో సంతరించుకున్నాయి. ఈసారి రోహిణి కార్తిలోనే వర్షాలు కురిసాయి. దీంతో గ్రామాల్లో రైతులు ముందస్తుగానే పత్తి పంటలను సాగు చేశారు. వరి నారు మాత్రం మృగశిర కార్తెలో తూకం పోశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి సహకారంతో**

**పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి**

**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 21బీ** శివ్వంపేట మండలం కొంతాన్ పల్లి గ్రామానికి చెందిన అవుసుల నరేందర్ కు 60,000 వేలు రూపాయలు,గజేంద్రుల మమత కు 50,000 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి సహకారంతో మంజూరు అయినాయి అని శివ్వంపేట మండల పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి అన్నారు,అనంతరం లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి కి శివ్వంపేట మండల పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# ఇందిరమ్మ ఇండ్ల జియో ట్యాగింగ్ పూర్తి చేయాలి:

**గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్**

**కరీంనగర్ :** మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి జియో ట్యాగింగ్ వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, జియో ట్యాగింగ్, పి. ఎం. ఏ. వై సైట్ లో నమోదు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు,హౌసింగ్ పీడీలతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ ఈ కాన్ఫరెన్స్లో ఎం.డి మాట్లాడుతూ అధిక వర్షాలు వచ్చేలోపు ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, బేస్మెంట్ లెవెల్ పూర్తిచేసేలా లబ్ధిదారులకు సూచించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించి ఇండ్ల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ సైట్ నందు ఇండ్లు మంజూరైన లబ్ధిదారుల వివరాలు, ఫోటో వంటివి అప్లోడ్ చేయాలని తెలిపారు. అన్ని ఇండ్లకు జియో ట్యాగింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. కరీంనగర్ కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగాధర్, ఏఈలు, వివిధ మున్సిపల్ కార్యాలయాల నుండి కమిషనర్లు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనపై యువత, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు

**సిద్దిపేట :** మాదకద్రవ్యాల నిర్మూలనపై వారం రోజులపాటు ప్రణాళిక ప్రకారంగా యువతకు విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. హేమావతి అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసి లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ వీక్ 2025 కార్యచరణ పై జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యం అనేది సమాజానికి ఒక చీడపురుగు లాంటిదని అన్నారు. ముఖ్యంగా మాదక ద్రవ్యాలకు యువత ఆకర్షితులవుతారు కాబట్టి ఉన్నత పాఠశాల విద్యా స్థాయి నుండి ఇంటర్మీడియట్, ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్, నర్సింగ్, మెడికల్ తదితర విద్యాసంస్థలపై ప్రధానంగా ఫోకస్ పెడుతూ ఈనెల 26వ తేదీ వరకు మాదకద్రవ్యాలు వాడడం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. మాదకద్రవ్యాల నియంత్రణ అవేర్నెస్ కార్యక్రమాలలో భాగంగా ఒకరోజు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని, పాఠశాల, ఇంటర్మీడియట్, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడికల్ విద్యార్థులకు వేరువేరుగా వ్యాసరచన, ఉపన్యాసం, పెయింటింగ్స్ తదితర కాంపిటీషన్స్ నిర్వహించాలని, అన్ని విద్యా సంస్థలలో సమీప ప్రాంతాల పోలీస్, ఎక్సైజ్ మరియు విద్యాశాఖ అధికారులచే ఆయా విద్య సంస్థలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించాలని, ప్రతి విద్య సంస్థలో వాల్ పోస్టర్లు అంటించాలని, యువతను ఆకర్షించేలా మాదకద్రవ్యాల నియంత్రణపై యువకుల చేతనే స్లొగన్స్ రాయించాలని, చివరి రోజు 26 వ తేదీ విద్యార్థులతో జిల్లా కేంద్రంలో మాదక ద్రవ్యాల నియంత్రణ ర్యాలీని నిర్వహించి సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి వక్తలచే పెద్ద ఎత్తున యువతకు అవగాహన కల్పించాలని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ కాంత్ రెడ్డిని ఆదేశించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల నియంత్రణ అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సూపరింటిండెంట్ శ్రీనివాసమూర్తి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, డిపిఆర్ఓ రవికుమార్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ, అడిషనల్ డిఆర్డిఓ, విద్యా, అటవీ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాతృ ప్రేమ యొక్క గొప్పతనాన్ని నేటి యువత తెలుసుకోవాలి

**ఐపిసి తెలంగాణ మహిళా ప్రెసిడెంట్ ఆకారపు పద్మిని పిలుపు**

**హైదరాబాద్ :** మాతృ ప్రేమ యొక్క గొప్పతనాన్ని నేటి యువత తెలుసుకోవాలని ఐపిసి తెలంగాణ రాష్ట్ర మహిళా ప్రెసిడెంట్ ఆకారపు పద్మిని పిలుపు నిచ్చారు. హైదరాబాద్ మారుతి నగర్ లో జరిగిన మాతృదేవోభవ సత్సంగ్ కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. నేటి సమాజంలో ముఖ్యంగా యువత మాతృ ప్రేమ యొక్క గొప్ప దనాన్ని తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. తల్లి ఎన్నో త్యాగాలు చేసి పిల్లలను పెంచి పెద్ద చేసి ప్రయోజకులను చేసే తల్లిని ఎప్పటికీ మర్చిపోరాదని అన్నారు. వృద్ధాప్యంలో తల్లిని ప్రేమతో సంతోషంతో జీవించే విధంగా చూడాలని కోరారు. తల్లి గురువని ఆమె రుణం తీర్చుకోలేమని అంత కష్టపడి పెంచిన పిల్లలు తల్లిని ఎంత బాధపెట్టిన ప్రేమించి ఎప్పుడు తన పిల్లలు క్షేమంగా ఆరోగ్యంగా ఆయుష్ నిండుగా ఉండాలని తన జీవితాన్ని అంకితం చేసిన తల్లిని ఎల్లవేళలా తలచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐపిసి జాతీయ అధ్యక్షులు కేబీ శ్రీధర్, సెంట్రల్ కోఆర్డినేటర్ సెల్వ రాజు జాతీయ నాయకురాలు చిత్ర తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ నాదెండ్ల సుధాకర్, భువనగిరి జిల్లా ప్రెసిడెంట్ కుమారి సరిత , మహిళా నాయకురాలు ప్రసన్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసిన నగర పంచాయతీ కమిషనర్

**బేతంచర్ల :** బేతంచర్ల పట్టణంలోని బనగానపల్లె రహదారిలో ఉన్న కస్తూరిబా బాలికల పాఠశాలను బేతంచర్ల నగర పంచాయతీ కమిషనర్ హరి ప్రసాద్ శనివారం నాడు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని మధ్యాహ్నం భోజనం వంట తీరును పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. అదేవిధంగా విద్యార్థులను భోజనం యొక్క నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం వంట చేసి విద్యార్థులకు న్యాయమైన భోజనం అందించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ మధు కుమార్, ప్రత్యేక అధికారి మెహరున్నిసా బేగం, ఏఎన్ఎం ఉన్నారు.

# ప్రతి రోజు యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**

**జగిత్యాల :** ప్రతి రోజు యోగా సాధన తోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్దిస్తుందని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం ను పురస్కరించుకొని అయ్యుష్, జిల్లా స్పోర్ట్స్ ఆథారిటి ఆధ్వర్యంలో స్థానిక వివేకానంద మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా తీసుకొంటున్న

# వెంకట్రావుపేట పాఠశాలలో యోగ దినోత్సవమును ఘనంగా నిర్వహించుకున్నారు



**తొగుట జూన్21 (ప్రజా జ్యోతి):** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకట్రావుపేటలో అంతర్జాతీయ యోగ దినోత్సవమును పురస్కరించుకొని జూన్ 21 తేదీన ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీమతి నయీమా కౌసర్ ఆధ్వర్యములో యోగ దినోత్సవమును ఘనంగా నిర్వహించుకున్నారు. సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయుడు మురళీధర్ , పిడి కనకయ్య గార్ల నేతృత్వంలో విద్యార్థుల బృందం చేసిన యోగ విన్యాసములు ఆకట్టుకున్నాయి. రవీందర్ రెడ్డి, రమేష్, నారాయణ, బాలరాజ్, శ్రీనివాస్, బాల్ ఎల్లయ్య, శంకర్ , కరుణాకర్, సుధాకర్, ఎల్లం, శంకర్ ఉపాధ్యాయుల బృందం పాల్గొని వివిధ ఉపన్యాసాల ద్వారా యోగ వల్ల ఉపయోగాలను విద్యార్థులకు వివరించారు. యోగా చేసిన విద్యార్థుల బృందానికి హెడ్మాస్టర్ చేతులమీదుగా బహుమతి ప్రదానోత్సవం జరిగినది.

# యోగతోనే మానవుడికి సంపూర్ణ ఆరోగ్యం

**యోగతో అన్ని రోగాలు తగ్గుతాయి**

**ఇందుప్రియల్ అంగన్వాడి టీచర్ సుల్తాన్ ఉమర్**



**రాయపోల్ జూన్ 21 ప్రజా జ్యోతి** యోగాతోనే మానవుడికి మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యంగా ఉంటారని ఇందుప్రియాల్ అంగన్వాడి టీచర్ మహమ్మద్ సుల్తానా అన్నారు.శనివారం దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ అంగన్వాడి కేంద్రం-3 లో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషి పరిపూర్ణ ఆరోగ్యవంతంగా ఉండాలంటే యోగా తప్పనిసరి చేయాలని భారతీయులు పూర్వ కాలం నుండి మనకు అందించిన అద్భుతమైన సంపద యోగా అన్నారు. ప్రపంచానికి యోగం నేర్పింది భారతీయులే అన్నారు. మనిషిని పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దే ప్రధాన క్రియలలో యోగ ఒకటి అన్నారు. మనిషిలోని ఆందోళన తగ్గించడంతోపాటు, జీర్ణ వ్యవస్థను, హృదయ స్పందన, నాడీ వ్యవస్థను చురుకుగా ఉంచేందుకు యోగా దోహదపడుతుందన్నారు. నిత్యం యోగా చేస్తే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని పే

# రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రేమ కాదు, ద్వేషమే





రెండు లక్షల మంది రైతులు రైతు భరోసా కు దూరం.

రైతు బీమా,రైతు భరోసా ను నిర్వీర్యం చేయడమే రేవంత్ లక్ష్యం

కేసీఆర్ పాలనలో నాట్లకు నాట్లకు-నాట్లకు రైతు బంధు ఇప్పుడు ఓట్లకు-ఓట్లకు రైతు భరోసా.

జడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికల కోసమే ఇప్పుడు జమ

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** "ఇది రైతు ప్రభుత్వం కాదు రైతులకు బేడీలు వేసే ప్రభుత్వం" అని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు ధ్వజమెత్తారు. శనివారం జిన్నారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా ధర్నా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ, తెలంగాణలో రైతు సంక్షేమం నామమాత్రంగా మిగిలిపోయిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు. ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని రెండు లక్షల మంది రైతులకు 'రైతు భరోసా'ను కేటాయించకుండా, పథకాన్ని ఎగవేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. పటాన్ చెరు నియోజకవర్గంలోని పటాన్ చెరు, అమీన్ పూర్, జిన్నారం, రామచంద్రపురం మండలాల్లోని సుమారు 22 వేలమంది రైతులకు రైతు భరోసా ఇవ్వకుండా జీవో లు జారీ చేసి రైతులను విస్మరిస్తుందని అన్నారు. ఇది రైతుల పట్ల వారికి ఉన్న "కుట్టిల ప్రేమకు" నిదర్శనం అని వ్యాఖ్యానించారు. అంతేకాదు, కేసీఆర్ హయాంలో నాట్లకు నాట్లకు రైతు బంధు ఇవ్వగా, ఇప్పుడు రేవంత్ రెడ్డి మాత్రం ఓట్లకు ఓట్లకు రైతు భరోసా ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. త్వరలో జడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రైతులకు డబ్బులు జమ చేయడమన్నదీ రాజకీయ తంత్రమేనని ఆరోపించారు. కరోనా సమయంలో ఉన్నటువంటి సంక్షోభంలోనూ, కేసీఆర్ ప్రభుత్వ రైతులపై ఆర్థిక భారం మోపకుండా, ఎమ్మెల్యేలు, మంత్రుల జీతాలను నిలిపివేసి రైతులకు రైతు బంధు అందించిందని గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం ప్రభుత్వం వ్యవసాయాన్ని అణగదొక్కే ప్రయత్నాలు చేస్తోందని తీవ్ర విమర్శలు చేశారు. రైతు బీమా పథకాన్ని కూడా నిర్వీర్యం చేశారు అని హరీష్ రావు ఆరోపించారు. గతంలో రైతు మరణం జరిగిన వెంటనే వారం రోజుల్లోగా మృతుడి కుటుంబానికి రూ.5 లక్షలు రైతు బీమా ద్వారా అందేలా కేసీఆర్ ఏర్పాటు చేసిన వ్యవస్థను రేవంత్ రెడ్డి ప్రభుత్వం విస్మరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని రైతులకు తక్షణమే రైతు భరోసా అందించాలని డిమాండ్ చేసిన హరీష్ రావు, లేనిపక్షంలో రైతులతో కలిసి పై భారీ ధర్నాకి దిగుతామని హెచ్చరించారు. ఎంతటి కేసులు పెట్టినా, ఎంతటి అణచివేతకు ప్రయత్నించినా రైతుల పక్షాన నిలబడి ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటాం అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు సునీత లక్ష్మారెడ్డి. చింత ప్రభాకర్. మాణిక్ రావు.కొత్త ప్రభాకర్ రెడ్డి. ఎమ్మెల్సీ యాదవ రెడ్డి. కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇంచార్జి ఆదర్శ్ రెడ్డి,నాయకులు గోవర్ధన్ రెడ్డి.వెంకటేశం గౌడ్. బాల్ రెడ్డి. సోమిరెడ్డి. రాములు గౌడ్. వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు.మాజీ సర్పంచులు. మాజీ ఎంపీటీసీలు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు తదితరులు పాల్గొన్నారు

# వేలిముద్రలను తీసుకొని ఎరువుల అమ్మకాలు చేపట్టాలి

పి ఓ ఎస్ యంత్రాల పంపిణీ

జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ కుమార్



**మెదక్ (ప్రజాజ్యోతి) 21 జూన్ –** రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఎరువుల అమ్మకం తప్పనిసరిగా ఈపాస్ యంత్రాల ద్వారా మాత్రమే చేయాల్సి ఉంటుందని జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ తెలిపారు. శనివారం మెదక్ రైతు వేదికలో 150ఈ పాస్ మెషిన్లను ఎరువులు ఆగ్రో రైతులు డీలర్లకు వ్యవసాయ అధికారి వినయ్ అందజే శారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ2017 నుండి యూరియా కాంప్లెక్స్ పొటాష్ వంటి ఎరువులను పి ఓ ఎస్ యంత్రం ద్వారా రైతుల యొక్క ఆధార్ కార్డు వివరాలను వేలిముద్రలను తీసుకొని ఎరువుల అమ్మకాలు చేపట్టాలని ఆదేశించిన నేపథ్యంలో 2017 నుండి ఎరువుల డీలర్లు పిఓఎస్ యంత్రాలను ఉపయోగించి ఎరువులు అమ్మకాలను జరుపుతు న్నారు నూతన సాంకేతిక సాఫ్ట్వేర్ లో ఆధునీకరించి కొత్తగా వచ్చిన ఎల్ వన్ పిఓఎస్ మిషన్లను అందించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు నూతన ఆధునిక సాఫ్ట్వేర్ కలిగిన ఈపాస్ మెషిన్లను అందజేయాలని ఆదేశించిన మేరకు మెదక్ మరియు రామయంపేట డివిజన్ పరిధిలో గల 150 మంది ఎరువుల మరియు అగ్రో రైతు సేవ కేంద్రాల ప్రాథమిక సహకార సంఘం డీలర్లకు అందజేయడం జరిగిందని తెలిపారు.ఈ కొత్తరకం మిషన్ల ద్వారా జూలై ఒకటో తారీకు నుండి అమ్మకాలు నిర్వహించాలని అదేవిధంగా ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం మాత్రమే ఎరువుల అమ్మకాలను జరపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మెదక్ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయనిర్మల మరియు రామయంపేట ఇన్చార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్ నారాయణ టెక్నికల్ ఏవో హర్ష యాదగిరితో పాటుగా మండల వ్యవసాయ అధికారులు బాల్రెడ్డి నాగ మాధురి సోమలింగారెడ్డి హరి ప్రసాద్ శ్రీనివాస్ ఆయా మండలాల మండల వ్యవసాయ అధికారులు ఐపీఎల్ ఎరువుల కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# దత్తగిరిలో యోగా దినోత్సవం వేడుకలు

- ఆరోగ్యంగా ఉండాలంటే యోగా చేయండి
- దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతులు



**జహీరాబాద్, జూన్ 21( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గ ఝరాసంగం మండల కేంద్రంలో గల జిల్లాలో ఆధ్యాత్మిక కేంద్రంగా విరా జిల్లుతున్న బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆశ్రమ పీఠాధిపతి, వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్, డాక్టర్ మహంత్ సిద్దేశ్వర మహారాజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు యోగాసనాలు వేయించారు. ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతిరోజూ కొంత సమయాన్ని యోగా కోసం తప్పనిసరిగా కేటాయించాలని డాక్టర్ మహంత్ సిద్దేశ్వర మహారాజ్ పిలుపునిచ్చారు. అలాగే చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ యోగా దినోత్సవం ఆశ్రమంలో పండుగ వాతావరణాన్ని తీసుకువచ్చింది. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ అనుసూయ మాత, నందిని శ్రీ గిరి మాత, వివిధ ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు.

# రైతుఖాతాలో 201 కోట్లు జమ

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ (ప్రజాజ్యోతి) 21 జూన్ :** రైతు భరోసా కింద. ఇప్పటి వరకు మెదక్ జిల్లాలో 2,53,020 మంది రైతుల ఖాతాల్లో రూ.201.00 కోట్లు నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమ చేశామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు, తద్వారా వారి ఆర్థిక స్థిరత్వాన్ని మెరుగుపరచడానికి తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పథకం కింద అర్హులైన రైతులకు ప్రతి ఎకరానికి సంవత్సరానికి రూ. 12,000 పంట పెట్టుబడి సాయం (రెండు విడతల్లో) వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తుంది దీన్ని రెండు విడతల్లో (వానా కాలం 6000,యాసంగి సీజన్లకు రూ. 6,000 చొప్పున) అందజేస్తారని. ఈ మొత్తం రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేస్తారని చెప్పారు.. ఎన్ని ఎకరాల భూమి ఉంటే (సాగుకు యోగ్యమైనది), అన్ని ఎకరాలకు రైతు భరోసా అందిస్తున్నారు. రైతు భరోసా కింద. ఇప్పటి వరకు మెదక్ జిల్లాలో 2,53,020 మంది రైతుల ఖాతాల్లో రూ.201.00 కోట్లు నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగింది.

# వట్పల్లిలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుక

యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి - వట్పల్లి ఎఎస్ఐ సత్యనారాయణ

యోగా నిర్వహణ కోసం పాఠశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తాం- శాంతినికేతన్ స్కూల్ ప్రిన్సిపల్ బసవరాజ్

**అందోలు, జూన్ 21, (ప్రజా జ్యోతి):** నియోజకవర్గ పరిధిలోని వట్పల్లి మండల కేంద్రంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకను శనివారం ఘనంగా నిర్వహించారు. శనివారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాలులో శాంతినికేతన్ స్కూల్ యజమాన్యం, భారతీయ జనతా పార్టీ మండల కమిటీ, మండల హిందూ వాహినీ లు సంయుక్తంగా యోగా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా డాక్టర్ పాండు ముదిరాజ్ అందరి చేత సూర్య నమస్కారాలు, యోగాసనాలు చేయిస్తూ గైడ్ గా వ్యవహరించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వట్పల్లి ఏఎస్ఐ సత్యనారాయణ అందరి చేత ఆరోగ్య అవగాహన ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వారు ఈ విషయంపై మాట్లాడుతూ యువత, విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటి వల్ల జరిగే అనర్థాలు విపరీతంగా ఉంటాయని వివరిస్తూ మాదకద్రవ్యాల ఉనికిని మన దరిచేరనీయకూడదని అందుకు అందరూ కట్టుబడి ఉండాలని కోరుతూ అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాల్గొన్న శాంతినికేతన్ స్కూల్ ప్రిన్సిపాల్ బసవరాజు యోగా చేయడం వల్ల మెరుగైన ఆరోగ్యం లభిస్తుందని, ఆరోగ్యకరమైన శరీరంలో ఆరోగ్యకరమైన ఆలోచనలు కలుగుతాయన్నారు. యోగా ప్రాముఖ్యతను గుర్తెరిగి విద్యార్థులలో



యోగా పట్ల మక్కువ పెంచడానికి తమ పాఠశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి పార్టీ మండల అధ్యక్షులు అశోక్ కుమార్ స్పందిస్తూ యోగా చేయడం నిత్యజీవితంలో ఒక అలవాటుగా మార్చుకోవడం ద్వారా ప్రజలు తరుచూ రోగాల బారిన పడకుండా మెరుగైన జీవనశైలి పొందుకోగలుగుతారని అందుకోసం మోడీ ప్రభుత్వం యోగాకు ప్రత్యేక గుర్తింపు తేవడంలో ఎనలేని కృషి చేసిందని అన్నారు. కార్యక్రమంలో శాంతినికేతన్ పాఠశాల ఉపాధ్యాయులు అనిల్ కుమార్, బిజెపి మండల అధ్యక్షులు అశోక్ కుమార్, జిల్లా కౌన్సిల్ నెంబర్ సురేష్ గౌడ్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పట్లోళ్ల అరవింద్, మండల సోషల్ మీడియా కన్వీనర్ శశిధర్, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు సంగమేశ్వర్, మండల ఉపాధ్యక్షులు యాదగౌడ్, ప్రధాన కార్యదర్శి యాదయ్య, మండల నాయకులు ఆంజనేయులు, మధుపతి నాగరాజు, హిందు వాహిని మండల అధ్యక్షులు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ



నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి
గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి

**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూన్21** కౌడిపల్లి మండలం బీ.వెంకట పూర్, బుజరంపేట, ముట్రాజ్ పల్లి, రాజీపేట, వెంకట్రావుపేట,తునికి గ్రామాల్లో ఇటీవల మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కు భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నరసాపూర్ తాలూకా ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసి లబ్ధిదారులకు ప్రొసిడింగ్లు అందజేశారు ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అధికారం చేపట్టిన అన్నది కాలంలోనే ప్రజల మన్ననలను కాంగ్రెస్ ప్రభుత్వం పొందుతుందన్నారు ఇచ్చిన మాట ప్రకారంగా అన్ని హామీలను నెరవేరుస్తున్నామని అన్నారు ఇందిరమ్మ ఇండ్లలో గతంలో మాదిరిగా అవకతవకలు లేకుండా ఈ ప్రభుత్వంలో పకడ్బందీగా అమలు చేస్తున్నామన్నారు నిజమైన అర్హులను గుర్తించి వారికి ఇండ్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు ప్రభుత్వ ఆదేశానుసారంగా ఇళ్లలో నిర్మించుకోవాలన్నారు దశలవారీగా బిల్లులు మంజూరు అవుతాయని సూచించారు వానాకాలం పంటలకు రైతు భరోసా రైతు ఖాతాలో



జమవుతుందని అన్నారు పెట్టుబడి సాయంగా ఈ రుణం ఎంతగానో రైతులకు మేలు చేస్తుందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం పేదోడికలను సహకారం చేసే విధంగా గ్రామ స్వరాజ్యం దిశగా అడుగులు వేస్తుందన్నారు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం పాటు పడుతుందని అన్నారు. మండలంలోని పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన ? 3,57,000 రూపాయల చెక్కులను ఆయా గ్రామాలలో లబ్ధిదారులకు రాజిరెడ్డి చెక్కులను అందజేశారు సీఎం సహాయనిది పేదోడికి ఓ వరం లాంటిదని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో భాగంగా కౌడిపల్లి మండలం తునికి గ్రామంలోని శ్రీ తునికి నల్ల పోచమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఆలయ పూజారులు రాజేష్ విగ్నేష్ ఘన స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేసి అతిథులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లోరి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు రఘు పటేల్, జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ రెడ్డి, తునికి ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు సయ్యద్ పాషా, ఆలయ కమిటీ డైరెక్టర్లు శ్రీకాంత్ రెడ్డి ప్రభాకర్ చారి, నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి ,వీర గౌడ్, కోర్ర శీను నాయక్, లింగం గౌడ్ సోషల్ మీడియా కోఆర్డినేటర్,రామాంజనేయులు, మాజీ ఆత్మ కమిటీ సభ్యులు రాజు నాయకులు శ్రీనివాస్ గౌడ్, కిరణ్ గౌడ్ , సోఫీ,మహేందర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## నారాయణఖేడ్ డిపో నుండి పుణ్యక్షేత్రాల దర్శనానికి స్పెషల్ బస్సు యాత్ర సౌకర్యం.

డిపో మేనేజర్ మల్లేశం



భక్తులు యాత్రికులు దైవ దర్శని కొరకు ప్రత్యేక సదుపాయాన్ని అందిస్తున్న ఆర్టీసీ సౌకర్యాన్ని సద్వినియం చేసుకోగలరు

**కల్హే ర్. 21. జూన్ ట ప్రజా జ్యోతి ఈ** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గ పరిసరాల ప్రాంత ప్రజలకు శుభవార్త రెండు రాష్ట్రాలలో పుణ్యక్షేత్రాలైన దైవ దర్శనాని కొరకు ప్రత్యేకంగా నారాయణఖేడ్ బస్సు డిపో నుండి కాళేశ్వరం. ముక్తేశ్వరం దేవాలయం తెలంగాణ రాష్ట్రం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామంలో వెలిసిన ఆలయం దట్టమైన అడవి మధ్యలో చుట్టూ రమ్యమైనప్రకృతి రమణీయతల మధ్యన పవిత్ర గోదావరి నది ఒడ్డున వెలసిన ఈ క్షేత్రం చాలా ప్రాచీనమైనది శివుడు యముడి దేవాలయాలు ఇక్కడ ప్రత్యేకత ఇక్కడ గోదావరి దాని ఉపనది అయిన ప్రణహిత నదులతో పాటు అంతర్వేనిగా సరస్వతి నది ప్రవహించడం వలన త్రివేణి సంగమం తీరమైన దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెంది శ్రీశైల ద్రమరాక్ష కాళేశ్వరం అనే శ్రీలింగ క్షేత్రాలలో ఒకటిగా ఈ క్షేత్రం ప్రసిద్ధిగాంచింది. పుణ్యక్షేత్రానికి ప్రత్యేకంగా. 1 వేములవాడ. 2. కొండగట్టు3. ధర్మపురి4. కాళేశ్వరం 5. రామగుండం6. మిడ్ మానేరు డ్యాం 7. వరంగల్. 8. సిద్ధిపేట్. 9. మెదక్. 10. ఏడుపాయలు ఈ 10 పుణ్యక్షేత్రాలు దర్శించబడును ఎక్స్ప్రెస్ బస్ ఒక మనిషికి 1400 రూపాయలు 36 గంటల పాటు ప్రయాణించవచ్చు. డీలక్స్ బస్సు ఒకరికి 1600 రూపాయలు మాత్రమే ఈ బస్సు 27.06.25 శుక్రవారం 8. ఉదయం గంటలకు బయలుదేరుతుంది మరుసటి28 రోజు సాయంత్రం తిరిగి నారాయణఖేడ్ చేరుకుంటుంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని డిపో మేనేజర్ మల్లేశం తెలిపారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959223170. లేదా 9441071134. లేదా 9676667703 నీ సంప్రదించండి

## ఇంద్రమ్మ ఇండ్ల ప్రోగ్రెస్ పైలెట్ ప్రాజెక్టు గ్రామాలైన రాపర్తి.

అలీఖన్‌పల్లి సందర్శించిన కల్హే ర్. ఎంపీడీవో రమేష్ బాబు



**కల్హే ర్. 21.జూన్.ట ప్రజా జ్యోతి ఈ** . సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్. లోని ఇంద్రమ్మ కమిటీ సభ్యులు తో కలిసి. కల్హే ర్ ఎంపీడీవో రమేష్ బాబు. ఇంద్రమ్మ ఇంటి లబ్ధిదారుల నిర్మాణంలో పురోగతి అనుకరిస్తున్న పనులపై ఆరా చేశారు లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇంటి నిర్మాణ పనులను త్వరగా నాణ్యమైన సంపూర్ణమైన పద్ధతిలో నిర్మించి బిల్లులు సకాలంలో అందేటట్లు సహాయ సహకారాలు ప్రభుత్వ అధికారుల ద్వారా అందిస్తామని తెలిపారు. టెకెన్ సమీక్ష సమావేశంలో పంచాయతీ కార్యదర్శులతో ఇంద్రమ్మ ఇంటి నిర్మాణ పురోగతి, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యలు మరియు ఇతర సమస్యలపై పాల్గొన్నారు. పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు


# సంగారెడ్డి సెంట్రల్ జైలు కంది నందు జిల్లా జడ్జీ తనిఖీ






**సంగారెడ్డి , జూన్ 21 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :**-జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి. భవానిచంద్ర గారి ఆధ్వర్యంలో సెంట్రల్ జైలు కంది నందు తనిఖీ జి.భవాని చంద్ర గారు ముఖ్య అతిథి గా పాల్గొని సెంట్రల్ జైలు నందు ఉన్న బెరక్స్లు, గదులు, వంట గది, మరియు బాత్రూంలు జైలు ఆవరణ మొత్తం తిరిగి పరిశీలించి ఖైదీలను జైలులో ఉన్న సదుపాయాలను, భోజనం గూర్చి అడిగి తెలుసుకున్నారు అన్ని ఖైదీలు బెరక్లు క్షున్నంగా పరిశీలించి వారికీ కావాల్సిన అవసరాలు, సదుపాయాలు అన్ని అందించేలా చూడాలని జైలు సూపరింటెండెంట్ గారికి తెలియజేసారు. మరియు వారికీ ఖైదీలతో వారికీ సమయానికి బైల్స్, ములాఖత్ అందుతున్నాయ, కేసులు పరిష్కరించేందుకు న్యాయ సేవలు పొందేందుకు ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని ఖైదీలకు తెలియపరిచారు. మరియు జిల్లా జడ్జీ గారు ఖైదీలకు పెడుతున్న భోజనం రుచి చూడడం జరిగినది ఖైదీల కోసం వన్డే కూరగాయలు, బియ్యం, ఉన్న రూమ్ ని కూడా తనిఖీ చేయడం జరిగింది. జైల్లో ఉన్న లీగల్ ఎయిడ్ క్లినిక్ కూడా పరిశీలించడం జరిగింది. ఈ తనిఖీ నందు జిల్లా జడ్జీ శ్రీమతి జి.భవాని చంద్ర గారు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య గారు మరియు జైలు సూపరింటెండెంట్ కాలా సాగర్, జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన ఆరోగ్యానికి యోగా చక్కని సాధనం





-ఆరోగ్యప్రదాయిని యోగాను ప్రపంచానికి పరిచయం చేసింది భారత్

-మోడీ చొరవతో అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జూన్ 21

**అందోలు, జూన్ 21, (ప్రజా జ్యోతి):** మెరుగైన ఆరోగ్యానికి యోగా చక్కని సాధనమని, యోగాను ప్రతి నిత్యం సాధన చేయడం వల్ల మంచి ఆరోగ్యం అలవడుతుందని తెలియజేస్తూ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని అందోల్ మండలం కన్సాన్ పల్లి వద్ద గల జాతీయ రహదారి 161 పక్కన గల రెస్ట్ ఏరియా ప్రాంతంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సూర్య నమస్కారాలు ఆచరించారు. అనంతరం ధ్యానం పాటించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ శివశంకర్, మండల మోడీ చొరవతో ఐక్యరాజ్యసమితి జూన్ 21 ని అంతర్జాతీయ యోగా యోగాను ప్రపంచానికి మోడీ నేతృత్వంలోని భారత్ అందించిందని కొనియాడారు. యోగా మన నిత్యజీవితంలో భాగమవ్వాలని, అలా చేయడం ద్వారా మెరుగైన ఆరోగ్యాన్ని పొందవచ్చుని, నిత్యం యోగా చేయడం ఒక అలవాటుగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. యోగా అనేక రుగ్మతలను నిర్మూలించడానికి సహాయకారిగా ఉంటుందని, యోగా వల్ల శారీరక, మానసిక ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు కలుగుతాయన్నారు. యోగాను ఆచరించడం వల్ల ఒత్తిడిని తగ్గిస్తుందిని, శారీరక దృఢత్వంతో పాటు మానసిక ధైర్యం ఇనుమడింప చేస్తుందని, అధిక బరువును నియంత్రిస్తూ రోగనిరోధక శక్తిని పెంచుతుందని ఇటువంటి ప్రయోజనాలను అందించే యోగాను ప్రపంచావళికి భారత్ అందించడం గర్వకారణంగా ఉందన్నారు. మోడీ నేతృత్వంలోని భారత్ శరవేగంగా అభివృద్ధి చెందుతూ విపత్కర పరిస్థితులను సైతం చాకచక్యంగా అధిగమిస్తూ ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా వ్యవహరిస్తుందని అన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి భూమయ్య, మండల నాయకులు వని రమేష్, కాల్వమీది రాములు, కాడెం గోపాల్, పాపయ్య, నర్సింలు, ప్రభాకర్, రాజు, రాజారాం, హరీష్, బన్నీ, అనిల్, మహేందర్, నిలియ నాయక్, రవీందర్ నాయక్, భారత్, జైరామ్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్డె చక్రం మరణం చాలా బాధాకరం

**తొగుట జూన్21( ప్రజా జ్యోతి ):**మండలంలోని వెంకట్రావుపేట కు చెందిన వడ్డె చక్రం మరణం చాలా బాధాకరమని మాజీ ఎంపిటిసి కంకణాల నర్సింలు విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబీకులను పరామర్శించి, 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు..వారి



కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.పరామర్శించిన వారిలో పంది నర్సింలు రవీందర్ వడ్డె రాములు కిష్టయ్య నరసింహులు నందు. శేఖర్ నరేష్ శేఖర్ కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## వానమ్మ రావమ్మ

ఆరిపోతున్న పత్తి మొక్కలు

ఆకాశం వైపు రైతుల చూపులు

వెలవెలబోతున్న చెరువులు, కుంటలు



**జగదేవపూర్: జూన్ 21(ప్రజాజ్యోతి)** వానమ్మ వానమ్మ ఒకసారన్న వచ్చిపోవా వానమ్మ.. చెరువుల్లో నీళ్లు లేవు..చెలకల్లో నీళ్లు లేవు.. నిన్నే నమ్మిన రైతు కళ్ళల్లో నీళ్లు లేవు.. అంటూ పాడిన పాట ప్రస్తుతం కాలానికి అనుకూలంగా ఉంది. ముందు మురిపించిన వరుణుడు ప్రస్తుతం ముఖం చాటేయడంతో నేటికీ వరి నాట్లు ప్రారంభించలేదు. తూకాలు పోసి చినుకు కోసం ఆకాశం వైపు రైతులు ఎదురుచూస్తున్నారు. అలాగే పత్తి పంటలకు వర్షాలు లేక ఆరిపోయే దశకు చేరుకుంటున్నాయి. జగదేవపూర్ మండలంలోని 29 గ్రామాల మొత్తం 42 చెరువు కుంటలు ఉన్నాయి. అలాగే తిగుల్ రాయవరం గ్రామాల మధ్య నిర్మించిన రాచకట్ట జలాశయం, ధర్మారం గ్రామంలో బోరబండ ప్రాజెక్టు ఉంది. గతేడాది వర్షాలు కురవడంతో చెరువులు కుంటలు ప్రాజెక్టులు జలకళతో సంతరించుకున్నాయి. ఈసారి రోహిణి కార్తిలోనే వర్షాలు కురిసాయి. దీంతో గ్రామాల్లో రైతులు ముందస్తుగానే పత్తి పంటలను సాగు చేశారు. వరి నారు మాత్రం మృగశిర కార్తెలో తూకం పోశారు. తూకం మొలసి నాటుకు సిద్ధమవుతున్న వర్షాలు కురవక నేటికీ ఆయకట్టు రైతులు దుక్కి కూడా దున్నకుండా చినుకు కోసం ఎదురు చూస్తున్నారు. అలాగే బోరుబావుల్లో నీటి శాతం కూడా తగ్గిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పత్తి పంట రక్షణ కోసం బోరుబావులు ఉన్న రైతులు నీరు పెడుతున్నారు. అలాగే ట్యాంకర్ల ద్వారా, మందు డబ్బులతో స్ప్రే చేస్తున్నారు. అలాగే జిల్లాలో వర్షాకాలం సీజన్‌లో పత్తి మూడు లక్షల 17 వేల ఎకరాల్లో వరి సాగు లక్ష పది ఎకరాల్లో మొక్కజొన్న 25 వేల ఎకరాల్లో ఇతర పంటలు 7వేల ఎకరాల్లో సాగు అవుతాయని అధికారులు అంచనా వేశారు.

చెరువు, కుంటలు వెలవెల..వర్షాలు సకాలంలో కురువకపోవడంతో మండలంలోని కుంటలన్నీ వెలవెల బోతున్నాయి. రాచకట్ట జలాశయంలో నీళ్లు లేక వెలవెల బోతుంది. అలాగే గ్రామాల్లో చెరువు కుంట లన్నీ నీళ్లు లేక వెలవెల పోతున్నాయి. ఆయా గ్రామాల్లో ఆయకట్టు రైతులు చెరువుకుంటలు నిండితే వరి సాగు చేయడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ వర్షాలు లేక తూకాలు పోసి వరుణుడు కోసం ఎదురుచూస్తున్నారు.

## తిరిగి బిఆర్ఎస్ లో చేరిక



**జగదేవపూర్: జూన్ 21(ప్రజాజ్యోతి)** జగదేవపూర్ మండలంలో ధర్మారం గ్రామానికి చెందిన పైతర నరసింహారెడ్డి, పైతర వెంకటరెడ్డి గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి గల సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాలేషమ్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి ఎంపిటిసి కిరణ్ గౌడ్, మాజీ సర్పంచులు యాదవ రెడ్డి, రాజు మరియు ధర్మారం గ్రామ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ ఐలేని, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిఎస్ఆర్ నిధులతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి కృషి



సదాశివపేట బాలికల ప్రాథమిక పాఠశాలలో ఆర్వో ప్లాంట్, ఆధునిక తరగతులను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**సంగారెడ్డి ,జూన్ 21 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** -సంగారెడ్డి జిల్లా సదాశివపేటలోని మండల పరిషత్ బాలికల ప్రాథమిక పాఠశాలలో సిఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) నిధుల సహకారంతో నిర్మించిన ఆర్వో వాటర్ ప్లాంట్, ఆధునికీకరించిన తరగతి గదులను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య శనివారం ప్రారంభించారు. ఈ సందర్భముగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య మాట్లాడుతూ... బడి బయట పిల్లలు అందరిని ప్రభుత్వ పాఠశాలల్లో నే చేర్పించాలని విద్యాధికారులను ఆదేశించారు . సిఎస్ఆర్ నిధులు సామాజిక ప్రయోజనాల కోసం వినియోగించడంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి కి పారిశ్రామిక వేత్తలు కృషి చేయాలని సూచించారు . ఈ సందర్భముగా వాటర్ ఎయిర్ ప్రైవేట్ ఇండియా లిమిటెడ్, తవక్కం అనే స్వచ్ఛంద సంస్థలు పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములైనట్లు జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య వెల్లడించారు . వారి కృషి హర్షనీయమని ఆమె పేర్కొన్నారు . సిఎస్ఆర్ నిధులను సమర్థవంతంగా వినియోగించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపడతాయని అన్నారు . ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు ,యూనిఫారమ్స్ , డిజిటల్ విద్యాబోధన, పాఠశాలకు కావలసిన వసతుల గురించి విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు . ఈ కార్యక్రమంలో మండలవిద్యాధికారి శంకర్ , తహసీల్దార్ , వాటర్ ఎయిర్ ప్రైవేట్ ఇండియా లిమిటెడ్, తవక్కం సంస్థల ప్రతినిధులు కృష్ణకుమార్ సురేష్ , దినేష్ బాబు , కె .దుర్గా ప్రసాద్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు , పాఠశాల విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ అలుపెరుగని పోరాట యోధుడు

-మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప



టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):తొలి, మలిదశ తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ అలుపెరుగని పోరాటం చేశారని ఆయన చివరి శ్వాస వరకు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రమే లక్ష్యంగా పోరాడారనీ ప్రొఫెసర్ జయశంకర్ 14వ వర్ధంతి సందర్భంగా శనివారం టేక్మాల్ మండల కేంద్రంలోని చౌరస్తాలో మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప మాట్లాడుతూ... తెలంగాణ మలిదశ ఉద్యమాన్ని ఉధృతం చేయడంలో ప్రొఫెసర్ జయశంకర్ పాత్ర వెలకట్టలేనిదని తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ సారధ్యంలోనే తెలంగాణ సాధ్యమవుతుందని ఆయన గ్రహించారని ఆయన అన్నారు. జయశంకర్ భౌతికంగా లేకపోయినా ఆయన ఆశయ సాధనలను కేసీఆర్ ముందుకు తీసుకెళ్లారని, తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించి దేశంలోనే అగ్రగామిగా నిలిపించారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ అన్ని వర్గాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి తెలంగాణ రాష్ట్రం సాధించేలా చేశారని ఆయన కొనియాడారు. ఆయన తెలంగాణ జాతిపితగా తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా యువత కార్యదర్శి నాయికోటి భాస్కర్, మాజీ ఎంపీటీసీ కమ్మరి సిద్ధయ్య, నారాయణఖేడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ విజయ్, చింతా రవి, సుబేదార్ సురేస్, నారాయణ, సాయిలు, శ్రీశైలం, రాజేందర్, దుర్గయ్య మతిన్, వసీం, యాదగిరి, నాయక్,యాదయ్య, రమేష్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక డంపులు సీజ్

**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :** ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక డంప్ చేసిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి ఇసుకను సీజ్ చేసినట్లు త్రీటౌన్ పోలీసులు తెలిపారు. సిద్దిపేట జిల్లా కొండపాక మండలం అంకిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన రాశుల మల్లయ్య, కుసుంబ మోతయ్య అనే వ్యక్తులు ప్రభుత్వ అనుమతి లేకుండా దొంగతనంగా నంగునూరు వాగు నుంచి ఇసుక తీసుకొచ్చి



అక్రమంగా నిల్వ ఉంచారన్న సమాచారం మేరకు అంకిరెడ్డిపల్లి గ్రామంలో తనిఖీలు చేసినట్లు పోలీసులు తెలిపారు. దాదాపు అక్రమంగా డంపు చేసిన 50 టన్నుల ఇసుకను పంచనామా నిర్వహించి స్వాధీనం చేసుకుని రెవెన్యూ అధికారులకు అప్పగించినట్లు తెలిపారు. అక్రమంగా ఇసుక డంప్ చేసిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్. ఐ మల్లేశం తెలిపారు.

## యోగాతో ఆరోగ్యం




**జగదేవపూర్: జూన్ 21(ప్రజాజ్యోతి)** యోగా చేయడం వల్ల ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉంటారని ఎంఈఓ మాధవరెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం మండలంలోని ఆయుష్ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఇటిక్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగా దినోత్సవం సంబరాలను ఘనంగా నిర్వహించారు. యోగా ఆసనాలపై విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు యోగాను అలవాటు చేసుకోవాలని సూచించారు. యోగా చేయడం వల్ల ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారని వివరించారు. కార్యక్రమంలో వైద్యులు దీపాంజలి, సత్య ప్రకాష్, జితేందర్ రెడ్డి, భవాని ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

## మునిపల్లి మండల పీఆర్ టీయు ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శిగా సురేందర్



**మునిపల్లి జూన్ 21 (ప్రజజ్యోతి):** పీఆర్ టీయు ఉపాధ్యాయ సంఘం మునిపల్లి మండల శాఖలో గత కొంత కాలంగా ఖాళీగా ఉన్న మండల ప్రధాన కార్యదర్శి స్థానానికి గాను, బుదేరా ప్రాథమిక పాఠశాల సురేందర్ ని నియామకం గావిస్తున్నట్లు పీఆర్ టీయూ సంగారెడ్డి జిల్లా శాఖ ఓ ప్రకటనలో తెలిపింది.. ఈ సందర్బంగా పీఆర్ టీయూ మునిపల్లి మండల అధ్యక్షులు చంద్రమౌళి మరియు మునిపల్లి మండల కార్యవర్గ సభ్యులు, ప్యాట ఉమేష్, వీరన్న, శ్రీకాంత్,సిద్దేశ్వర్, శ్రీనివాసరెడ్డి, గుణాకర్, భాస్కరరెడ్డి, వీరయ్య, కిష్టయ్య, భానుప్రకాశ్, అంజనేయులు, వెంకటేశం, అనంతలక్ష్మి, జ్యోతి ఇతర కార్యవర్గ సభ్యులు మరియు మండల ఉపాధ్యాయులు సురేందర్ కి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

## యోగా మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది

ఎంఈవో సత్యనారాయణ...

**తూప్రాన్ ప్రజా జ్యోతి జూన్ 21** విద్యార్థులు నిత్యం యోగా చేస్తే ఏకాగ్రతతో పాటు జ్ఞాపకశక్తి కూడా పెరుగుతుంది అని, ప్రతి ఒక్కరు యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని తూప్రాన్ మండల విద్యాధికారి సత్యనారాయణ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం ఎంపియుపిఎస్ రావెల్లిలో విద్యార్థులతో కలసి యోగాసనాలు వేశారు. ఈ సందర్బంగా ఎంఈఓ మాట్లాడుతూ శారీరక వ్యాయామం వల్ల విద్యార్థులు శారీరకంగా మానసికంగా ఎంతో అభివృద్ధి చెందుతారన్నారని, విద్యార్థులకు యోగసనాలతో జ్ఞాపక శక్తి పెరిగి చదువులో ముందంజ వేస్తారని ఆయన తెలిపారు.

# పి.ఓ.టి.చట్టం 1977. రద్దు చేసి పేద రైతులకు సర్వ హక్కులు అసైన్మెంట్ భూములపై కల్పించాలి.

**అంబేద్కర్ ఫూలే సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రహీమ్**

**కల్వ్ ర్. 21.జూన్. ట ప్రజా జ్యోతిఈ** తెలంగాణ రాష్ట్రంలో అసైన్డ్ భూములు కలిగి ఉన్న రైతులకు 1977 పి ఓ టి చట్టం రద్దు పరిచి పూర్తి సర్వ హక్కులు కల్పించాలని అంబేద్కర్ పూలే సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రహీం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సీలింగ్,అసైన్డ్ భూములను పేద ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. అప్పట్నుండి రైతులు పేదలు భూములను సాగు చేసుకుంటూ వస్తున్నారు. తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన అనంతరము అసైన్డ్ భూములను పల్లె ప్రగతి డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక లకు, క్రీడ మైదానాల పేర్ల మీద రైతుల దగ్గర బలవంతంగా లాక్కుని, అసైన్డ్ భూములు కలిగి ఉన్న పేద రైతులకు తీవ్ర అన్యాయం చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 24 లక్షల మంది అసైన్డ్ భూములు కలిగిన రైతులు ఉన్నారని వారందరికీ పిఓటి చట్టం రద్దుచేసి సర్వ హక్కులను కల్పించి ఆదుకోవాల్సిందిగా సిఎం రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా మంత్రులకు ఎమ్మెల్యేలకు ఎంపీలకు గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు అసైన్డ్ భూములు ఉన్న రైతులకు అన్యాయం జరుగుతుంటే న్యాయం చేయాలని అసైన్డ్ భూములు కలిగి ఉన్న రైతులు వినతి పత్రాలు ఇచ్చిన ప్రయోజనం




లేకపోయింది అని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది కాబట్టి అసైన్డ్ భూముల రైతులకు న్యాయం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి పిఓటి చట్టం రద్దు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు ఆయన తెలిపారు. ఇందుకోసం తెలంగాణ రాష్ట్రం లోని ఎమ్మెల్యేలు ఎంపీలు అందరూ అసైన్డ్ భూమి కలిగి ఉన్న పేదలకు అండగా నిలవాలని కోరుతున్నట్లు తెలిపారు. ఇందులో అంబేద్కర్ పూలే సేవ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై పండరి, రాష్ట్ర కార్యదర్శి గౌస్ ఛిస్తి , అంబేద్కర్ పూలే సేవ సమితి డివిజన్ అధ్యక్షులు ఎస్ నర్సింలు, మహిళా జిల్లా అధ్యక్షురాలు దోసపల్లి యాదమ్మ, డివిజన్ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యువ జ్యోతి ఆధ్వర్యంలో మై భారత్ యువ భారత్ యోగా కార్యక్రమం

**బాలుర హై స్కూల్ రామకృష్ణ వేద పాఠశాల అభ్యసకులకు యోగశిక్షణ,,,**

**ఆల్ఫాబెట్స్ చిన్నారుల అద్భుత యోగ విన్యాసం,,,,**

**జిల్లా డీఈవో రమేష్ తో విజేతలకు బహుమానాలు,,,,**




**ప్రజా జ్యోతి రామాయంపేట జూన్ 21** ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా మై భారత్ యువ భారత్ ఆధ్వర్యంలో స్థానిక యువజ్యోతి స్పోర్ట్స్ క్లబ్ తరఫున పట్టణంలో అనేకచోట్ల యోగ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని యువజ్యోతి కోఆర్డినేటర్ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు శనివారం యోగ డే సందర్భంగా ఆరు గంటల నుండి స్థానిక బాలుర పాఠశాలలో మ యువజ్యోతి యోగా మాస్టర్ సత్యనారాయణ వంద మంది విద్యార్థులకు యోగ విన్యాసాలు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమం సిద్ధిపేట మై భారత్ యువ భారత్ కార్యాలయం ద్వారా స్థానిక పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ జిల్లా రమేష్ గారు పాల్గొని విద్యార్థులతో పాటు యోగ విన్యాసాలు చేయడం విశేషం అనేక ఆసనాలు ప్రాణాయామం సూర్య నమస్కారాలు కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది అనంతరం పట్టణంలో ఆల్ఫాబెట్స్ చిన్నారుల పాఠశాలలో కూడా యోగ కార్యక్రమం యోగ నిర్వహించారు ఈ కార్యక్రమంలో 6 ,, ఏడు సంవత్సరాల విద్యార్థులు అనేక రకాల ఆసనాలను ప్రదర్శించి అబ్బురపరిచారు రామకృష్ణ వేదపీఠం వేద విద్యార్థులకు కూడా మై భారత్ యువ భారత్ యువజ్యోతి ద్వారా యోగ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథి జిల్లా విద్యాధికారి రమేష్ మాట్లాడుతూ సనాతన విద్య భారతీయ సాంప్రదాయం ఆరోగ్యం మరియు మానసిక ఉల్లాసం కొరకు యోగాను విద్యార్థులు అభ్యసించాలని కోరారు భవిష్యత్తులో యోగాను ప్రతిరోజు నిర్వహించడం వల్ల ఆరోగ్య ఆనందాలు లభిస్తాయని చదువుల్లో ఆటల్లో విజయాలు సాధిస్తారని జీవితంలో సరైన మార్గం యోగ ద్వారా లభిస్తుందని తెలిపారు పాఠశాల మైదానంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కూడా యోగ కార్యక్రమం జరిగింది పట్టణంలోని వివేకానంద మంజీరా పాఠశాలల్లో యోగా డేను నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిర్మల విజయ పాఠశాల పిడి నాగరాజు శ్యామల ఉపాధ్యాయ బృందం తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు వాకర్స్ అసోసియేషన్ కార్యక్రమంలో రామాయంపేట సిఐ రాజా వెంకట గౌడ్ ఎస్సై బాలరాజు యోగ మాస్టర్ మద్దెల భరత్ రాజశేఖర్ రెడ్డి సుంకోజి దామోదర్ తదితరులు పాల్గొన్నారు

## శారీరక మానసిక దృఢత్వానికి యోగా తప్పనిసరి..

సీఐ రేణుక రెడ్డి....



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతిబీ** శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పెద్ద శంకరంపేట కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఐ రేణుక రెడ్డి విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి యోగాసనాలు వేశారు. యోగా ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడుతుందని, యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని క్రమం తప్పకుండా యోగా చేయడం ద్వారా ఏకాగ్రత పెరిగి ఒత్తిడి తగ్గుతుందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో పెద్ద శంకరంపేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి.. ఎస్సై శంకర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

## సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం

: నూనె కుమార్




**ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :** నిరుపేదలు సిఎంఆర్ఎఫ్ ను సద్వినియోగం చేసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ అన్నారు. కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో సిఎంఆర్ఎఫ్ చెక్కులను నలుగురు లబ్ధిదారులైన పోతుగంటి బాలయ్య, పాశం విజయ, దయ్యాల రేణుక, గొడుగు నరసయ్యలకు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్, గోనే శ్రీనివాస్ లతో కలిసి శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద, మధ్యతరగతి కుటుంబాల వారు ఏదైనా అనారోగ్య బారిన పడి ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకున్నట్లయితే సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థికంగా లబ్ధి పొందే అవకాశం ఉందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎర్రబోయిన కనకయ్య, మగ్దుమ్, బస్వరాజు నవీన్ చంద్, పిండి పవన్, గిరాయపల్లి యాదగిరి, బొల్లారం ప్రశాంత్, పాశం రవీందర్, గుర్రాల రాజు, మెరుగు శివకుమార్, బాకి నవీన్, శ్రీకాంత్ ముదిరాజ్, కృష్ణమూర్తి నేత, తిరుపతి సాయి కిరణ్ ముదిరాజ్, మోత్కు హరీష్ ముదిరాజ్, గాదగోని రాకేష్ గౌడ్, ఆరేళ్ల అఖిల్ గౌడ్, నీరటి ప్రవీణ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మేధాశక్తికి సంజీవని యోగ

: ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి

**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :** శారీరక పటిష్టతకు యోగాను మించిన దివ్య ఔషధం లేదని, యోగా వల్ల మనసుపై అదుపుని సాధించి మేధాశక్తి పెరుగుతుందని మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విఠల్ నాయక్ అన్నారు. జిల్లా పరిషత్ కొండపాక బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు విఠల్ నాయక్ అధ్యక్షతన వ్యాస మహర్షి యోగ సొసైటీ వారి సహకారంతో శనివారం యోగ దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ ఫోను టీవీ లాంటి వ్యసనాలకు అలవాటు పడి చదువును నిర్లక్ష్యం చేస్తున్నారని, యోగాభ్యాసం ద్వారా ఏకాగ్రత పెరిగి చదువులో రాణిస్తారన్నారు. ప్రతి విద్యార్థి యోగాను తన నిత్యజీవితంలో ఒక భాగంగా చేసుకోవాలన్నారు. విద్యార్థులు శారీరక మానసిక శక్తులపై అదుపు సాధించి దూరాలవాట్లకు లోను కాకుండా చదువుపై ఆసక్తి పెంపొందించుకుంటే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని అన్నారు. జాతీయ యోగాసన క్వాలిఫైడ్ జడ్జ్ తోట సంధ్య మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వాలు యోగాకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాయని, ఉద్యోగాలలో కూడా రిజర్వేషన్లు



కల్పించాయన్నారు. విద్యార్థులు యోగాకు ఎక్కువ ప్రాధాన్యత నిస్తూ శారీరక మానసిక శక్తిని పెంపొందించుకొని విద్యారంగంలో రాణించడమే కాకుండా భవిష్యత్తులో రిజర్వేషన్ల ద్వారా ప్రయోజనాన్ని పొందడానికి యోగను అభ్యసనం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం రఘువర్ధన్ రెడ్డి, హారతి, రామస్వామి, మహేందర్ రెడ్డి, కనకయ్య, సత్యలక్ష్మి, రాకేష్, సయ్యుద్దీన్, రాములు పాల్గొన్నారు.

# మేదినీపూర్ లో “కనువిప్పు” కార్యక్రమం

**ప్రజా జ్యోతి సిద్ధిపేట కొండపాక/ కుకునూరు పల్లి :** ప్రజలను చైతన్య పరచడానికి పోలీస్ కళాబృందం కనువిప్పు కార్యక్రమాన్ని కుకునూరు పల్లి మండలం మేదిని పూర్ గ్రామంలో శుక్రవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ... మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ద్వి చక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు తప్పకుండా సీట్ బెల్ట్ పెట్టుకొని ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. ప్రజల నిర్లక్ష్యం, అజాగ్రత్తల వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని, అపరిచిత వ్యక్తులకు బ్యాంకు వివరాలు ఇవ్వకూడదని, ఏదైనా నేరం జరిగితే వెంటనే 1930 కి ఫిర్యాదు చేయాలని తెలిపారు. గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటు చేయడానికి గ్రామ ప్రజలు, వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులు సహకరించాలన్నారు. మూఢనమ్మకాలు, చేతబడులు, రోడ్డు ప్రమాదాలు, గంజాయి ఇతర



మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, సామాజిక రుగ్మతల గురించి సిద్దిపేట పోలీస్ కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం సభ్యులుశ్యాంసుందర్, ప్రసాద్, కనకయ్య, బిక్షపతిలు నాటకం, పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు ప్రజాప్రతినిధులు, యువతి యువకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులకేనా ఇందిరమ్మ పథకాలు.

తాజా మాజీ సర్పంచ్ బొడ్డు నర్సింలు



**తొగుట జూన్ 21( ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు రాజీవ్ యువ వికాస్ పథకాలను కాంగ్రెస్ నాయకులకే కేటాయించడం సరైనది కాదు అని చందాపూర్ తాజా మాజీ సర్పంచ్ నర్సింలు అన్నారు. ప్రజాధనాన్ని పేద ప్రజల సంక్షేమానికి కేటాయించాలి కానీ కాంగ్రెస్ ప్రభుత్వ నాయకులు పథకాల పేరుతో తీసుకోవడం సరైనది కాదు అని అన్నారు. ఎంతోమంది నిరుపేదలు ఇల్లు లేక ఉన్నారని కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వారి కుటుంబ సభ్యుల పేర్లతో ప్రొసీడింగులు ఇచ్చారని అన్నారు. రాజీవ్ యువ వికాస్ పేరిట తమ కార్యకర్తలకి కేటాయించడం మానుకోవాలని నిజమైన యువత ప్రయోజనాలకు కేటాయించాలని అన్నారు. ఎన్నో ప్రభుత్వాలను మేం చూసాం కానీ ఇలాంటి ప్రభుత్వం ఎక్కడా లేదని ఇంత ప్రజాదానాన్ని పథకాల పేరుతో దోచుకోవడం కాంగ్రెస్కే చెల్లిందని అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వానికి 10 సంవత్సరాలలో వచ్చిన వ్యతిరేకత ఈ ప్రభుత్వానికి 18 నెలలోనే వచ్చిందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు నిజమైన లబ్ధిదారులను గుర్తించి వారికి ప్రతి పథకం అందే విధంగా చూడాలని కాంగ్రెస్ నాయకుల పేర్లతో వస్తే చూస్తూ ఊరుకోపోమని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు మరియు రాజీవ్ యువ వికాస్ ఇలాంటి పథకాలను గ్రామ సభల ద్వారా ఎంపిక చేయకపోవడం సరైనది కాదని అన్నారు. నిజమైన తదిదారులకు ఇందిరమ్మ ఇండ్లు రాజీవ్ యువ వికాస్ వచ్చేంతవరకు ప్రజల ప్రక్షాళన ఉండి పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం తొగుట మండల అధ్యక్షులు ఆత్మకూరి శ్రీకాంత్ యాదవ్, పడాల కరుణాకర్ నరిశెట్టి నాగరాజు నూనె మహేష్ బొడ్డు ఎల్లం నర్శెట్టి నవీన్ నారిశెట్టి విజయ్ కుమార్ పడాల కుమార్ పడాల నరసింహులు నరుశెట్టి ఇంద్రయ్య తదితరులు ఉన్నారు

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రతి ఒక్కరు నిత్యం యోగ చేయాలి

యోగాతో మనిషికి మానసిక ఉల్లాసం

జి. వెంకటేశ్వర్లు యోగా అధ్యాపకులు




**సంగారెడ్డి , జూన్ 21 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** యోగాతో సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని, ప్రతి ఒక్కరు నిత్యం యోగ అలవాటుగా చేసుకోవాలని, యోగ అధ్యాపకులు వెంకటేశ్వర్లు అన్నారు. సంగారెడ్డి పట్టణంలోని కలెక్టరేట్ కార్యాలయం వెనుకనగల పార్కులో 11 వ ,అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం యోగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్కులో వచ్చిన చాలామందితో యోగాసనాలు వేయించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఒక్కరూ యోగాను నిత్య జీవితంలో అలవాటుగా మార్చుకోవాలి అన్నారు . యోగ సాధన ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగు పర్చు కోవచ్చున్నారు .ప్రతి ఆకాంక్షించారు. యోగ అభ్యాసం ద్వారా విద్యార్థులు శారీరకంగా ఆరోగ్యంగా ఉండేలా, మానసికంగా స్థిరతను పొందేలా చేయవచ్చును.అలాగే, చదువుపై దృష్టిని కేంద్రీకరించే సామర్థ్యం పెరుగుతుంది. యోగ అభ్యాసం ఒత్తిడి నివారణకు, ఏకాగ్రత పెంపుదలకు దోహదం చేస్తుంది.నిత్య జీవితంలో యోగా భాగం అయితే, విద్యార్థులు అభ్యాసం, అభివృద్ధిలో ముందంజలో ఉంటారన్నారు.యోగ సాధన ద్వారా సాధించగలుగుతారు. యోగ కార్యక్రమాన్ని గత 3 ఉదయం 7.30 నిర్వహిస్తున్నామని చాలామంది యోగలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు . ప్రతి ఒక్కరికి ఆరోగ్యం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో రాంరెడ్డి, రిటైర్డ్ పారా మిలిటరీ ఉద్యోగి సంగమేశ్వర్, శివకుమార్ , మల్లికార్జున్, చక్రవర్తి, పార్కుకు వచ్చే పురుషులు, మహిళలు విద్యార్థులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డె చక్రం మరణం చాలా బాధాకరం



**తొగుట జూన్ 21 (ప్రజా జ్యోతి ) :** మండలంలోని వెంకట్రావుపేట కు చెందిన వడ్డె చక్రం ఆకస్మిక మరణం చాలా బాధాకరమని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి విచారం వ్యక్తం చేశారు.. ఆయన మృత దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.. వారి కుటుంబీకులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు. .వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పరామర్శించిన వారిలో గ్రామ పార్టీ అధ్యక్షులు పులిగారి శివయ్య, నాయకులు పాత్కుల ఎల్లయ్య, బందారు స్వామి గౌడ్, సుతారి రాములు, ఈదుగాళ్ల పర్శరాములు, పిట్ల వెంకటేష్, వడ్డె కిష్టయ్య, రాములు, చంద్రం, లక్ష్మణ్, బాలేష్, ఎంగలి నరేందర్, కల్లెపు నరేష్, రామచంద్రం, నర్సింలు, యాదగిరి, నాగరాజు, నాంపల్లి తదితరులు ఉన్నారు.

# -అమాత్యుల నోట అబద్దాలు ఏలా



-రుణమాఫీ పై చర్చకు సిద్దమేనాలి

-మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి

**తొగుట జూన్21 (ప్రజా జ్యోతి):** దుబ్బాక ప్రజల సాక్షిగా జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి అబద్దాలను, అసత్యాలను ప్రచారం చేశారని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. తొగుట లో బి ఆర్ ఎస్ శ్రేణులతో కలిసి ఆయన మాట్లాడారు. రుణమాఫీ, రైతు భరోసా పూర్తి చేశామని చెప్పిన మంత్రివర్యులు ఆ మాటలను వెనక్కి తీసుకోవాలన్నారు. రుణమాఫీ పూర్తిగా చేయలేదని సాక్షాత్తు మంత్రులే మాట్లాడుతుండగా, పూర్తి చేశామని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.. రుణమాఫీ పై ప్రజల్లో చర్చకు సిద్ధమా పెద్ద పీట వేశారని, నిబంధనలు సడలించి అర్హులైన వారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. యాసంగి రైతు భరోసా పూర్తి స్థాయిలో ఇవ్వాలని, రుణమాఫీ పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.. చరిత్రలో నిలిచిపోయిన ఆచార్య జయశంకర్ ప్రత్యేక తెలంగాణ



సాధన కోసం మూడు దశల్లో పోరాటం చేసి, తన జీవితాన్ని తెలంగాణ సాకారం కోసం త్యాగం చేసిన దివంగత ప్రో : జయశంకర్ సార్ చరిత్ర లో నిలిచిపోయారని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. తొగుటలో ప్రో : జయశంకర్ వర్ధంతి సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. తెలంగాణ కోసం జయశంకర్ సార్ ఎంతోమంది వ్యక్తులను కలిసాడని, ఎన్నో వేదికల మీద భావ వ్యాప్తి చేయడం జరిగిందన్నారు..కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ సాధ్యమని నమ్మిన జయశంకర్ సార్ టి ఆర్ ఎస్ పార్టీకి సిద్ధాంత కర్తగా సేవలు అందించాడన్నారు.. జయశంకర్ ఆశయ సాధనలో కెసిఆర్ ముందుకు సాగుతున్నారని ఆయన పేర్కొన్నారు..కార్యక్రమం లో మాజీ మండల పార్టీ అధ్యక్షులు చిలువేరి మల్లారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బక్క కనకయ్య, నాయకులు వేల్పుల స్వామి, నంధారం నరేందర్ గౌడ్, బోయిని శ్రీనివాస్, చెరుకు లక్ష్మారెడ్డి, మంగ యాదగిరి, పబ్బతి వెంకట్ రెడ్డి, తగరం అశోక్, రాజిరెడ్డి, నీల రాజయ్య, పర్శరాములు, బండారు స్వామి గౌడ్, సుతారి రాములు, కొల శ్రీనివాస్,జహంగీర్, ఎంగలి నరేందర్, సుతారి రాంబాబు తదితరులు ఉన్నారు.

## మండలంలోని పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ!



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 21:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి సహకారముతో శివ్వంపేట మండలం కొంతాన్ పల్లి,పోతులబోగుడ, బంజారా తాండ, తౌరియా తాండ గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త,తాజా మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాధవరెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ అంజిరెడ్డి, రవి నాయక్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మంద ప్రవీణ్, శరభయ్య పటేల్, బిక్షపతి, విశ్వనాథం, నర్సింలు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, పంచాయతీ సెక్రెటరీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటం..

**మంద పవన్ -సీపీఐ జిల్లా కార్యదర్శి.**

**తొగుట జూన్ 21 (ప్రజా జ్యోతి):**కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలపై భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ)గా నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తూనే ఉంటామని,ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు..శనివారం రోజున తొగుట మండలం 2వ మండల మహా సభ తొగుట మండల కేంద్రంలో జరిగింది.ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన మంద పవన్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజల భవిష్యత్ అంధకారంలోకి నెట్టి వేయబడిందని,రోజురోజుకీ దేశంలో పేదరికం పెరిగిపోతుందని అన్నారు..నరేంద్రమోదీ ప్రభుత్వం దేశంలో పేద ప్రజల కోసం కాకుండా పెట్టుబడిదారుల కోసం పని చేస్తున్నారని మండి పడ్డారు..దేశంలో కార్మికుల హక్కులు కాలరాయబడుతున్నాయని, కార్మికవర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి,4 లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మిక లోకాన్ని అభద్రతాభావంలోకి నెట్టివేశారని అన్నారు..మోడీ,అమిషా లు పూర్తిగా నియంతృత్వం పాలన కొనసాగిస్తున్నరని తెలిపారు.. బీజేపీ ప్రభుత్వం నిత్యవసర ధరలను పెంచి సామాన్య ప్రజలపై భారం మోపి పేద ప్రజల నడ్డి విరుస్తుందని విమర్శించారు.. అడవుల్లో ఉన్న సహజ సంపదను విదేశీ సామ్రాజ్యవాదులకు,కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి కుట్ర పన్ని,2026 జనవరి చివరి వరకు నక్సలైట్లను అంతం చేస్తామని ఆపరేషన్ కగార్ పేరుతో బూటక ఎన్కౌంటర్లు చేస్తూ అమాయక ఆదివాసీ,గిరిజనుల ప్రాణాలు తీస్తూ ధమనకాండ కొనసాగిస్తున్నరని,ఆపరేషన్ కగార్ ను నిలివేయాలని, ఆదివాసిగిరిజనుల ప్రాణాలు కాపాడాలని దేశమంతా ప్రజాస్వామిక వాదులు, వామపక్షాలు, మేధావులు, ప్రజలంతా ముక్తకంఠంతో ఎన్కౌంటర్లను వ్యతిరేకిస్తూ మావోయిస్టులు చర్చలకు సిద్ధంగా ఉన్నారని,తక్షణమే వారిని శాంతి యుత చర్చలకు పిలవాలని కోరుతున్న కూడా కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు..శత్రు దేశం అయిన పాకిస్థాన్,భారత్ కు యుద్ధం జరిగితే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెప్పిన మాటతో ఇరు దేశాల మధ్య శాంతి చర్చలు జరిపిన ఈ ప్రభుత్వం మరి ఈ దేశ ప్రజలు అయినటువంటి ,పీడిత వర్గాల హక్కుల కోసం అడవి బాట పట్టి తమ ప్రాణాలను సైతం ప్రజల కోసం అంకితం చేస్తున్న మావోయిస్టుల విషయంలో చర్చలకు పిలవకపోవడం సిగ్గు చేటని అన్నారు..ప్రభుత్వం వెంటనే మావోయిస్టులతో చర్చలు జరిపి ఆపరేషన్ కగార్ ను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలతో పాటు ఇందిర ఇండ్లు ఇచ్చి ఆదుకోవాలని,రాజీవ్ యువ వికాసం కింద దరఖాస్తు చేసుకున్న



ప్రతి అర్హుడికి రుణం మంజూరు చేసి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు,ఈ మహాసభలో 11 మంది సభ్యులతో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల నిర్మాణ భాద్యులు కనుకుంట్ల శంకర్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కిష్టపురం లక్ష్మణ్, మండల కార్యదర్శి బండారు పోచయ్య, సీతా లచెయ్య, రాజయ్య, యాదగిరి, ఎల్లయ్య, రాజు, భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు..